# క్రై⊕ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 85 గుంటూరు, శుక్రవారం 05- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై⊕ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఒకే కారులో మోదీ-పుతిన్..



**డిసెంబర్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రెండు రోజుల పర్యటన కోసం భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం లభించింది. పాలెం ఎయిర్ పోర్టులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ పక్కనబెట్టి పుతిన్‌కు స్వాగతం పలికారు. పుతిన్ పర్యటనను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. పుతిన్ విమానం ఢిల్లీలో ల్యాండ్ కావడానికి ముందు ప్రముఖ ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. ప్రపంచం లోనే అత్యధి కంగా ట్రాక్ చేయబడిన విమానంగా పుతిన్ ప్రయాణించిన విమానం నమోదైంది. ఈ పర్యటనపై ప్రపంచ దేశాలు ఎంత దృష్టి సారించా యో అనడానికి ఇదే నిదర్శనం. ఈ క్రమంలో ఒక ఆసక్తికర దృశ్యం కనిపిం చింది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి బయలు దేరేటప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ ఇద్దరూ ఒకే కారులో ప్రయా ణించారు. ఇద్దరు ప్రపంచ నాయ కులు ఇలా కలిసి ప్రయాణించడం అనేది భారత్-రష్యా స్నేహబంధం ఎంత బలంగా ఉందో చెప్పకనే చెబుతోంది. ఇద్దరు నాయకులు ఒకే వాహనంలో ప్రయాణించడం ఇదే మొదటిసారి కాదు. ఇది ఇద్దరు నాయకుల మధ్య వ్యక్తిగత బంధాన్ని, దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాన్ని సూచిస్తుంది. సెప్టెంబర్‌లో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశం సందర్భంగా కూడా మోదీ, పుతిన్ ఒకే వాహనంలో ప్రయాణించారు. ఆ సమయంలో అమెరికా భారత్‌పై భారీగా టారీఫ్స్ విధించిం ది. అటువంటి తరుణంలో మోదీ-పుతిన్ ఒకే కారులో వెళ్లడం.. ప్రపంచ దేశాలకు సరికొత్త సంకేతాన్ని పంపించినట్లు అయ్యింది. చైనాలో పుతిన్ కారు ముందు వెళ్లగా దానిని మోదీ కారు అనుసరించింది. కానీ ఇప్పుడు మాత్రం ఇద్దరు నాయ కులు ప్రయాణించిన టయోటా ఫార్చ్యూనర్ కారు ముందు వెళ్లగా.. దానిని పుతిన్ కారు అనుసరించడం గమనార్హం.

# క్రియేటివ్ సిటీగా అమరావతి



**అమరావతి, డిసెంబర్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక 'క్రియేటివ్ సిటీ'గా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో నిర్మించే ప్రతి భవనం ప్రత్యేకంగా, విలక్షణంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. రాజధాని భవనాల డిజైన్ల కోసం గతంలోనే విస్తృతమైన అధ్యయనం చేశామని సీఎం గుర్తుచేశారు. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయమైన 'లోక్ భవన్' నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ భవనాన్ని రూ.169 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అదేవిధంగా, రూ.165 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. వీటితో పాటు 2024-25 వార్షిక గణాంకాల నివేదికలను కూడా అథారిటీ ఆమోదించింది. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల భారీ రుణాన్ని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని సీఆర్డీఏ అథారిటీ అంగీకారం తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని జాతీయ రహదారి-16తో అనుసంధానించే పనుల కోసం రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అనుమతి ఇచ్చింది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని, వైభవాన్ని చాటిచెప్పేలా నీరుకొండ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది కేవలం ఒక విగ్రహంగా కాకుండా, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల జీవిత విశేషాలు, రాష్ట్ర వనరులను ప్రతిబింబించే ఒక చారిత్రక కట్టడంగా నిలవాలన్నారు. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉత్తమ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇది తెలుగు ప్రజలందరి ప్రాజెక్టుగా, వారి భాగస్వామ్యంతోనే నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో 85 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ భవనాలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఆర్డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

## 'తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం'..



**కృష్ణా , డిసెంబరు 4 :** తెలుగు భాషపై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం ఇస్తామంటేనే తెలుగు చదువుతారని వ్యాఖ్యానించారు. మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీలో కృష్ణా తరంగ్ - 2025 ఉత్సవాలను ఇవాళ (గురువారం) ప్రారంభించారు. రామో జీ గ్రూపు సంస్థల అధినేత రామోజీ రావు జయంతి సందర్భంగా తెలుగు భాషను ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర, ప్రత్యుత్తరాలు చేసేలా ఉండాలని తెలు గు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూ చించారు. అదే రామోజీరావుకి ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు. ఇంగ్లీష్ వాళ్లు వారి భాషను అధికార భాషగా ఏర్పాటు చేసుకుని పాలన చేశారని... మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగు ను పరిపాలన భాషగా చేసుకోవాలని సూ చించారు. భారతీ య భాషలను కాపాడాలని ప్రధాన మంత్రి నరేం ద్రమోదీ ఆలోచిస్తు న్నారని చెప్పుకొ చ్చారు. మెడికల్, ఇంజ నీరింగ్ బోధన ఆయా మాతృ భాషల్లో జరిగేలా ఏర్పా ట్లు జరుగుతు న్నాయని తెలిపారు. మనకు ఇంగ్లీష్ మాట్లాడ టం రాకపో యినా పేపర్ మీద రాసు కుని మాట్లా డతారని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు.

## గ్రూపులు వద్దు.. కలిసికట్టుగా పనిచేయండి



**పార్వతీపురం/భామిని/సీతంపేట రూరల్, డిసెంబరు 4** 'అలకలు వీడి పార్టీ కోసం ప్రతీ ఒక్క కార్యకర్త పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. 2029ఎన్నికల్లో మళ్లీ కూటమి అధికారంలోకి వచ్చేందుకు కష్టపడి పనిచేయాలి. గ్రూపు రాజకీయాలు వద్దు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలి' అని విద్యాశాఖ, ఐటీశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. భామిని మండలం లివిరి జంక్షన్ వద్ద గురువారం రాత్రి పాలకొండ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గత వైసీపీ ప్రభుతంలో ఉత్తరాంధ్రను వెనుకబడిన ప్రాంతంగా పిలిచేవారు. అభివృద్ధి లేని జిల్లాలుగా గత పాలకులు ఈ ప్రాంతాన్ని తయారుచేశారు. నేడు కూటమి ప్రభుత్వ హయాంలో ఏపీకే ఉత్తరాంధ్ర వెన్నెముకగా నిలుస్తోంది. ఉత్తరాంధ్రకు రూ.లక్షల కోట్ల పెట్టుబడులను వివిధ సంస్థల నుంచి తెప్పిస్తున్నాం. కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిది. టీడీపీలో వ్యక్తులు కాదు పార్టీయే శాశ్వతం. పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు నేను ఎక్కడకు వెళ్లినా కార్యకర్తలను కలిసిన తరువాతే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటు న్నాం. కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి. రాష్ట్ర చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో 94శాతం అసెంబ్లీ సీట్లు సాధించ డం వెనుక ప్రతీ ఒక్క కార్యకర్త కష్టం దాగి ఉంది. చంద్రబాబును 53 రోజులు అన్యాయంగా జైల్లో పెడితే అండగా నిలబడి పోరాడింది టీడీపీ కార్యకర్తలే. అధికారం చేపట్టిన 18నెలల్లోనే భోగాపురం ఎయిర్‌పోర్టు, గూగుల్, హర్షలరీ మిట్టల్ వంటి ఎన్నో భారీ ప్రాజెక్ట్‌లు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నాం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొనే విధంగా సుపరిపాలన అందిస్తున్నాం. చేసిన అభివృద్ధిని కార్యకర్తలు ప్రజలకు వివరించాలి. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తరలిపోకుండా రక్షించుకున్నాం. రైల్వేజోన్‌ను సాధించాం. రప్పారప్పా అని జగన్ అంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడే ఏమి చేయలేని జగన్ ఇప్పుడు ఏం చేస్తారు. టీడీపీ కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాలకు పనులపై వెళితే అధికారులు గౌరవం ఇవ్వాలి. దీనికి జిల్లా ఇన్‌చార్జి

2 లో

## "హైకోర్టు సుప్రీం ఫైర్: పరకామణి చోరీ కేసుపై కీలక నిర్ణయం"




**డిసెంబర్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పరకామణి చోరీ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సింగిల్ బెంచ్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల్లో తప్పు ఏముందన్న ప్రశ్నను ధర్మాసనం పరిశీలించింది. హైకోర్టు ఈ ఉత్తర్వులు కేవలం ప్రాథమిక అభిప్రాయంగా ఉన్నాయని స్పష్టంగా తెలిపింది. లోక్ అదాలత్ ఇచ్చిన ఉత్తర్వుల చట్టబద్ధతను నిర్ధారించే అధికారం ధర్మాసనానికే ఉన్నట్టు హైకోర్టు పేర్కొంది. దేవాలయాల ప్రయోజనాలను రక్షించడంలో న్యాయస్థానాలు మొదటి సంరక్షకులుగా ఉన్నారని హైకోర్టు పేర్కొన్నది. ఇక, రవి కుమార్ దాఖలు చేసిన అప్పీలు ఈ నెల 11వ తేదీకి వాయిదా పడగా, పరకామణి చోరీ కేసును లోక్ అదాలత్ వద్ద రాజీ చేసుకోవడం చిన్న విషయం కాదని, అప్పటి ఏవీఎస్‌ఓ సతీష్ కుమార్‌తో రాజీ చేయడం సాధ్యంకాదని సింగిల్ బెంచ్ జడ్జి పేర్కొన్నారని ధర్మాసనం గుర్తుచేసింది. తద్వారా, సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ రవి కుమార్ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన విషయాన్ని ధర్మాసనం ఆమోదించింది. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ ధర్మాసనం నేడు విచారణ నిర్వహించింది.

## చంద్రబాబు మోసాలకు జగన్ జైలు బెల్స్..



2 లో

## రాష్ట్ర వ్యాప్తంగా జనసేన కమిటీలు



**అమరావతి, డిసెంబరు 4** జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామ స్థాయిలో ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నామినేటేడ్ పదవులపై

2 లో

## గ్రూపులు వద్దు.. కలిసికట్టుగా పనిచేయండి

మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి బాధ్యత తీసుకోవాలి. పార్టీ బాగుంటేనే కార్యకర్తలు బాగుంటారు' అని అన్నారు. లోకేశ్‌కు జిల్లా మంత్రి సంధ్యారాణి, ఇన్‌చార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు, విప్ జగదీశ్వరీ, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, టీడీపీ బాధ్యులు పడాల భూదేవి స్వాగతం పలికారు. దీనికి ముందు లోకేశ్‌ను కలెక్టర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ పవార్‌స్వప్నిల్ జగన్నాథ్ కలిశారు. కార్యక్రమంలో టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్, ఉత్తరాంధ్ర సమన్వయకర్త దామచర్ల సత్య, శాప్ చైర్మన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'తెలుగు చదువుకుంటేనే ఉద్యోగం'..

ఇంగ్లీష్ మాట్లాడితేనే గొప్ప అని కొంతమంది భావిస్తున్నారని.. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని... ఆ తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలని కోరారు. తాను చదువుకునే రోజుల్లో తెలియక హిందీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నానని గుర్తుచేశారు. తాను వీధి బడిలో చదువుకుని... ఉప రాష్ట్రపతి వరకు వెళ్లానని తెలిపారు. దేశంలో 22 భాషలు ఉన్నాయని... రాజ్యసభలో ఈ భాషలోనైనా మాట్లాడవచ్చనే ఉత్తర్వులు ఇచ్చామని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా జనసేన కమిటీలు


సమీక్షించారు. జనసేన పొందిన నామినేటేడ్ పదవుల వివరాలను పరిశీలించారు. మిగిలిన పదవుల భర్తీపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. 'ఇప్పటికే పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో ప్రయోగాత్మకంగా ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పనితీరును మదింపుచేసి గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలకు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ విభాగం కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకూ సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యత, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా విభాగంలోని మొత్తం సభ్యులు కలసి చర్చించి పరిష్కరించాలి. ఐదురుగు సభ్యులుండే కమిటీల్లో తప్పనిసరిగా ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి. 11 మంది ఉ ండే కమిటీలో ముగ్గురు వీర మహిళలకు స్థానం కల్పించాలి. కూటమి ధర్మాన్ని అనుసరించి పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే వారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలు అందించే దిశగా ప్రయాణిస్తున్నాం' అన్నారు.

## చంద్రబాబు మోసాలకు జగన్ జైలు బెల్స్..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి, తన రాజకీయ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు మీద తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చలేకపోవడంతో, ప్రజలను మోసం చేసినట్టు ఆరోపించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈ మోసాలకు చంద్రబాబుపై చీటింగ్ కేసు నమోదు చేసి, జైలు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. 'ఎవరైనా ఇలాంటి మోసాలు చేస్తే, సమాజం ఏం చేస్తుంది? నిజమే కదా, జైలు తప్ప మరొకటి లేదు' అంటూ తన కోపాన్ని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో 'తల్లికి వందనం' వంటి స్కీమ్‌లు కేవలం మోసపూరితమని జగన్ ఎంబెసిస్ చేశారు. మహిళలకు ఉచిత విద్యుత్, ఆరోగ్య సేవలు అంటూ ప్రకటించినా, నిజానికి అవి పూర్తిగా అమలు కాని ప్రోగ్రామ్‌లుగా మిగిలాయని విమర్శించారు. అంతేకాకుండా, గృహ ఇంధనానికి ఉచిత సిలిండర్లు అందిస్తామని చెప్పి, ప్రజలను మోసం చేశారని ఆరోపణలు చేశారు. ఈ హామీలు ఎన్నికల సమయంలో ఓటు సేకరణకు మాత్రమే ఉపయోగపడి, అధికారంలోకి వచ్చాక మర్చిపోయారని జగన్ అన్నారు. ప్రజలు ఈ మోసాలకు బలవుతున్నారని, అందుకే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణికుల సౌకర్యాలు అంటూ ప్రకటించినా, అనేక నిబంధనలు విధించి ప్రజలను ఇబ్బంది పెట్టారని జగన్ తీవ్రంగా ఫైర్ అయ్యారు. మహిళలు, విద్యార్థులకు ఉచిత ప్రయాణం అందిస్తామని చెప్పి, ఆ తర్వాత డిపాజిట్లు, ఇతర షరతులు పెట్టి సౌకర్యాన్ని పరిమితం చేశారని ఆరోపించారు. ఈ నిబంధనల వల్ల లక్షలాది మంది ప్రయోజనం పొందలేకపోయారని, ఇది స్పష్టమైన మోసమని చెప్పారు. ప్రభుత్వం హామీలను అమలు చేయకపోతే, ప్రజలు ఎలా నమ్మాలని అన్నారు. ఈ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. ముఖ్యంగా, తెలుగు మీడియా మీద చంద్రబాబు ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని జగన్ తీవ్రంగా విమర్శించారు. 'నాడు-నేడు' వంటి ప్రముఖ తెలుగు వార్తా ??లను పూర్తిగా ఆపేసి, ఇంగ్లిష్ మీడియానికి ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. ఇది తెలుగు ప్రజల మాటలా, సమాచార హక్కును దెబ్బతీసిన చర్య అని చెప్పారు. మీడియా స్వేచ్ఛను అణచివేయడం ద్వారా ప్రభుత్వం తన తప్పులను దాచాలని ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ చర్యలు ప్రజలలో అసంతృప్తిని పెంచుతున్నాయని, రాజకీయంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని హెచ్చరించారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన కొమ్మాలపాటి



ట్రైన్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : నరసరావుపేట నియోజకవర్గం నరసరావుపేట టౌన్ లో నవయుగ ఫక్షన్ హాల్ నందు అల్లంశెట్టి మోహనరావు సోదరుడి కుమారుడు వివాహం సందర్భంగా గురువారం వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

## నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ డే ఎంఈఓ సత్యనారాయణ



: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలంలో అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ డే నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ గురువారం మీడియాకు తెలిపారు . విద్యార్థుల తల్లిదండ్రులందరూ వారి వారి పాఠశాలలకు హాజరై పిల్లల యొక్క పురోగతిని తెలుసుకొని ఉపాధ్యాయులకు సహకరించి పిల్లల అభివృద్ధికి సహాయ పడాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు .

## సజావుగా సాగిన సర్వసభ్య సమావేశం పాల్గొన్న ఎంపీడీవో ఎమ్మార్వో






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బెల్లంకొండ మీరయ్య అధ్యక్షతన, సాధారణ సర్వసభ్య సమావేశము నిర్వహించారు సమావేశం సజావుగా కొనసాగింది అధికారులు వారి వారి శాఖల యొక్క పనితీరు ను భవిష్యత్తులో చేపట్టవలసిన పనులను చక్కగా వివరించారు సమావేశమునకు మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచ్ లు, మండల శాఖాధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు

## దివంగత ముఖ్యమంత్రి రోశయ్య కి నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి, శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: దివంగత ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణం, నరసరావుపేట రోడ్డులో గల కొణిజేటి రోశయ్య విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవీ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి, దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవలు, ఆర్థిక క్రమశిక్షణ, సుదీర్ఘ రాజకీయ అనుభవం నేటి తరానికి ఆదర్శనీయం అని పేర్కొన్నారు. రోశయ్య కృషిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరావు నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం లో గురువారం జరిగిన ప్రజా దర్బార్ కు ప్రభుత్వం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నియోజవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి స్వయంగా చీఫ్ విప్ జీవీ వినతులు స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రజా దర్బార్ లో ప్రజలు వారి సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందితో సమావేశమైన ఎమ్మెల్యే ప్రవీణ్






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు పర్యటనలో భాగంగా అమరావతి మండలం ఎండ్రాయి సచివాలయ సిబ్బందితో సమావేశమైన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని చిత్తశు ద్ధితో పరిష్కరించాలన్న ఎమ్మెల్యే. గ్రామ ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరికి జవాబుదారీగా ఉండాలన్న ఎమ్మెల్యే. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలన్న ఎమ్మెల్యే. రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి దీపోత్సవం


తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం సాయంత్రం కార్తీక పౌర్ణమి దీపోత్సవం కన్నులపండువగా జరిగింది. మొదట యోగనరసింహస్వామి ఆలయం పక్కనే ఉన్న పరిమళం అర వద్ద కొత్త మూకుళ్లలో దీపాలను వెలగించారు. ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇచ్చారు. గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారిమేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కళ్యాణమండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, క్షేత్రపాలకుల సన్నిధి, తిరుమలరాయమండపం, పూలబావి, రంగనాయకమండపం, మహాద్వారం, బేడిఆంజనేయస్వామి, వరాహస్వామిఆలయం, పుష్కరిణి వద్ద సుమారు వెయ్యి నేతి జ్యోతులను వెలిగించారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



# ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి

**జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**
**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**
**కీలగరం సచివాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే**





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 04,2025**సత్యవేడు నియోజకవర్గంలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు.
గురువారం సాయంత్రం నారాయణవనం లో ఎన్టీఆర్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు.ప్రజా దర్బార్ లో ప్రజల నుండి స్వీకరించిన 230 అర్జీలలో 190 ఇంటి పట్టాలు కోరుతూ ఇచ్చినవే అని ఎమ్మెల్యే వివరించారు.
వీటి పరిష్కారంలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కాలనీలో గతంలో 13 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్ చేసి సుమారు 600 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేశామన్నారు.
ఈ కాలనీలో ఇంకా మిగిలి ఉన్న భూమిని సుమారు 300 మందికి ఇవ్వొచ్చని, ఇంటి పట్టాలు పంపిణీ కి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.
కీలగరం సచివాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నారాయణవనం మండలం కీలగరం సచివాలయంను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు.కార్యాలయంలోని హాజరు పట్టీ, రికార్డులను పరిశీలించి ఉద్యోగులకు ఎమ్మెల్యే దిశ నిర్దేశం చేశారు.సచివాలయం పరిధిలో ఇళ్ళు లేని, ఇతర పథకాలకు నోచుకొని నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వం నుండి లబ్ది చేకూరే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విఆర్ కండ్రిక వద్ద దెబ్బతిన్న మినీ వంతెనను పరిశీలించిన శంకర్ రెడ్డి






**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 03,2025**తిరుపతి జిల్లా సత్యవేడు మండలం వెంకటరాజుల కండ్రిగ వద్ద దెబ్బతిన్న మినీవంతెనను నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి గురువారం పరిశీలించారు.బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావం వల్ల గత వారం రోజులుగా మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ఈ నేపథ్యంలో రాజగుంట చెరువులో నీటి నిల్వ పెరగడంతో కలుజు ద్వారా మినీ వంతెనకు ఏర్పాటుచేసిన తూములు ద్వారా నీరు ప్రవహిస్తోంది. అయితే రెండేళ్ల క్రితమే అప్పట్లో కురిసిన కుండ పోత వర్షాల కారణంగా మినీ వంతెనకు ఏర్పాటు చేసిన తూములు కాంక్రీట్ అన్ని కూడా వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ క్రమంలో వాహన రాకపోకలను పునర్దించడానికి తాత్కాలికంగా అప్పటికప్పుడు ఏర్పాటు చేసి గ్రావల్తో పటిష్టం చేశారు.అయితే ప్రస్తుతం పడుతున్న వర్షాల

# రైతులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్ మంత్రి నారాయణ





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** రెండో విడత అమరావతి మండలం యండ్రాయి గ్రామంలో రెండవ విడత ల్యాండ్ పూలింగ్ పై రైతులతో సమావేశం నిర్వహించిన మంత్రి నారాయణ పెదకూరపాడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రవీణ్ అమరావతి మండలం లో ల్యాండ్ పూలింగ్ లో ఉన్న 4 రెవెన్యూ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించిన మంత్రి ఎమ్మెల్యే ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ కు ముందే మంత్రి నారాయణ ఎమ్మెల్యే ప్రవీణ్ సమక్షంలో ఆర్డీవో కు 4 ఎకరాల భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను అందించిన రైతు నంబూరి బలరాం ల్యాండ్ పూలింగ్ లో రైతులకు ఏ సమస్య ఉన్నా తన వద్దకు రావాలని భరోసా ఇచ్చిన మంత్రిప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం కోసం రైతులు ల్యాండ్ పూలింగ్ కు సహకరించాలని కోరిన మంత్రి నారాయణ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఒలియేటి ధర్మారావు, బిజెపి నాయకులు అలోకం సుధాకర్ బాబు, యార్డ్ చైర్మన్ జానీ, మండల అధ్యక్షులు మంచినేని రాజా, రైతులు తదితరులు పాల్గొన్నారు

# 10వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** వందరోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా 10 వ రోజు అమరావతి మండలం యండ్రాయి గ్రామంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజలు ప్రత్యక్షంగా తెలిపిన సమస్యలను స్వయంగా విని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు మంచి సంతృప్తి వ్యక్తం చేశారన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి చర్యలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే.ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో డానియల్, ఎంపీడీవో పార్వతి, మండల అధ్యక్షులు మంచినేని రాజా, ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# స్క్రబ్ టైఫాస్ వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలపై దృష్టి సారించండి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** వార్డుల్లో పర్యటిస్తున్న మలేరియా సిబ్బందితో మాట్లాడిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్. పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫాస్ వ్యాధి ప్రబలకుండా ఉండటంతో పాటు ప్రజలు వ్యాధి బారినపడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని లోక్ జనశక్తి పార్టీ( రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి సూచించారు. గురువారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి 12వ వార్డులో పర్యటించిన మలేరియా సిబ్బంది తో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈవ్యాధితో ఇప్పటికే ఇరువురు మృతి చెందినదినట్లుగా ప్రచారం జరుగుతోందని మరెవ్వరూ దీని భారినపడకుండా ముందస్తు చర్యలకు తీసుకోవాలని పేర్కొన్నారు. వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు వ్యర్థాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచిస్తున్నట్లుగా సత్తెనపల్లి మలేరియా యూనిట్ ఎస్ యు ఓ చంద్ర శేఖర్, హెచ్.ఎస్ రోశయ్య, సిబ్బంది పెండెం నాగేశ్వరరావు, సురేష్ కుమార్ లు పేర్కొన్నారు. మురుగు కాలువల్లో దోమలు వృద్ధి కాకుండా రసాయనాలు పిచికారీ చేయిస్తూ నీళ్ల తొట్టి, గుంటలు, చెత్త చెదారం, కొబ్బరి బొండలు తదితర వాటిల్లో నీరు నిలబడకుండా చూడాలని స్థానికులకు తెలియజేస్తూ దెగ్గరుండీ నీళ్లను తీసేయిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉండే గృహాలు, పాడి గేదలు, వివిధ రకాలు జంతువులను పెంచే వారు పరిసరాలు మరింత పరిశుభ్రంగా ఉంచుకుంటూ మరింత చైతన్యం కలిగి ఉండాలని తెలుపుతున్నట్లుగా వారు చెప్పారు

# దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి-ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::::కె రాఘవ డిసెంబర్ 04,2025 (సూళ్లూరుపేట)**
దిత్వా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే స్థానిక నాయకులు,అధికారులతో కలసి సూళ్లూరుపేట మండలం లోని గ్రామాల్లో పర్యటించారు.ఈ నేపథ్యంలో గోపాలరెడ్డి పాలెం పంచాయతీలోని తంగేల్ల దిబ్బ గ్రామం గిరిజన కాలనీ నివాసులను కలిసి,తుపాను,భారీ వర్షాల వల్ల వారి నివాస ప్రాంతాల్లో ఏర్పడిన నీటి నిల్వలు,నష్టాలను పరిశీలించి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.తుపాను కారణంగా ఏర్పడ్డ పరిస్థితులపై వెంటనే స్పందించి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, అలాగే తక్షణమే తాగునీరు, ఆహారం ఇతర నిత్యావసరాలను వారికి పంపుతామని హామీ ఇచ్చారు.ఈ సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే తడ మండలంలోని కారిజాత పంచాయతీ, పాముల మిట్ట వాసులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు.ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారులను లేదా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.నియోజకవర్గ ప్రజల భద్రతకు తాను అండగా ఉంటానని డా.నెలవల విజయశ్రీ భరోసా ఇచ్చారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా గారుప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ... ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు


# ధరణి కోటలో సెమీ క్రిస్మస్ వేడుకలు -బిషప్ జయప్రకాష్






**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్:** ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు ప్రప్రధముగా. మెయిన్ బాడీ కమిటీ. %ు% ఏ. పి. బోర్డు కమిటీ నిర్వహించిన. ఏ. పి. రాష్ట్ర సేవకుల ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు. పల్నాడు జిల్లా అమరావతి ( రాజధాని) ధరణికోట మన్నా చర్చిలో. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఫౌండర్ %ు% ప్రెసిడెంట్.బిషప్. డా! జయ ప్రకాష్ గంజికుంట ( పిడుగురాళ్ల ) వారి అధ్యక్షతలో. అమరావతి మండల పాస్టర్స్ ఫెలోషిప్. ప్రెసిడెంట్ రెవ :ప్రభుదాస్ %ు% కమిటీ వారి ఆధ్వర్యంలో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేవకుల ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు. ఘనముగా దేవునికి మహిమ కరముగా జరిగినది. ఈ కార్యక్రమంలో. ప్రసంగికులు.అభిషేక్త దైవజనులు.రెవ. సుదర్శన్ రావు.మన్నా మినిస్ట్రీస్.( ఒంగోలు) దైవజనులు. సాతూలూరి.తిమోతి (హైదరాబాద్.)రెవ. రామారావు.( కోదాడ). ముఖ్య అతిధులు.ఏ.పి.యు. పి. యఫ్. స్టేట్ హానర్ బుల్ చీఫ్ అడ్వైజర్. రెవ : ఫాదర్ ఇ న్నయ్య బెల్లంకొండ. ( గుంటూరు). పల్నాడు డిస్ట్రిక్ట్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్.డా! చంద్రశేఖర్ గుడిసె. (నరసరావుపేట)ఏ. పి. యు. పి. యఫ్. స్టేట్ జనరల్ సెక్రెటరీ. రెవ. జి. ప్రకాష్. (అమరావతి.) ఏ. పి. యు. పి. యఫ్. స్టేట్ఎగ్జిక్యూటివ్ చీఫ్ ఆఫీసర్. డా! శ్రీనివాసరావు వడ్లమూడి.( గుంటూరు ) వాక్య సందేశాలు క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేశారు. అందరూ కలిసి క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. తర్వాత బిషప్ :జయ ప్రకాష్ మాట్లాడుతూ ఈ ఫెలోషిప్ దైవజనులందరికి సహకారంగా ఉంటుందని. సేవా పరిచర్యలో ప్రభు రాజ్య స్థాపనలో అందరికీ తోడ్పాటుగా పనిచేస్తుందని. ముఖ్యంగా సేవకులకు ఉన్న ప్రతి సమస్యలను పరిష్కారం కొరకు ప్రభుత్వ పెద్దల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి స్వీయ పరిష్కారం కొరకు కీలక పాత్ర పోషించి బాధ్యతగా పని చేస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని దైవజనులందరూ కూడా ఐక్యంగా కలిసి ఉండాలని కోరారు. లీడర్స్ అందరూ సహకరించాలని. ఇంకా అన్ని జిల్లాల్లో కూడా లీడర్స్. ని. బోర్డు కమిటీ లోకి కొంతమందిని రాష్ట్రంలో. తీసుకుంటామని రాష్ట్రంలోని అన్ని ఫెలోషిప్లను కలుపుకొని ఐక్యంగా ముందుకు వెళతామని తెలియజేశారు. అందరూ కలిసి ప్రభుత్వం కొరకు అధికారుల కొరకు పాలన కొరకు. రాష్ట్రంలో ఉన్న ఫెలోషిప్ల కొరకు ప్రార్థనలు చేశారు. ఈ సెలబ్రేషనలో పాల్గొనిన వారికి. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్.ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :డా!.జయ ప్రకాష్ %ు%. బాడీ కమిటీ వారి ఆధ్వర్యంలో. స్టేట్ లెవెల్ లో పాల్గొన్న దైవ సేవకులకు సువార్తికులకు లీడర్స్ పాల్గొన్న వారందరికీ. క్రిస్మస్ కానుకలు.%ు%. గిఫ్ట్ లు. %ు% బైబిల్ లు అందజేశారు. అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో. ఏ.పి. యు. పి. యఫ్.బాడీ కమీటి.%ు%. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో దైవ సేవకులు పాల్గొన్నారు. దేవునికి మహిమకరముగా ఈ కార్యక్రమము జరిగినది.

# తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం మన పిల్లల కోసం భానుప్రకాష్



**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** డిసెంబర్ 5 , శుక్రవారం – ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా సమావేశమై ఈ విద్య సంవత్సరంలో పిల్లల చదువు, ఆసక్తి, నడవడిక పై అవగాహన కల్పిస్తూ సమగ్ర సమాచారం పంచుకునే వేదిక. తప్పకుండా ప్రతి విద్యార్థి తల్లి, తండ్రి హాజరవ్వటం భాద్యత. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఈనాడు ప్రభుత్వం గ్రామీణ పేద, రైతు, బలహీన వర్గాల కుటుంబాల విద్యాభివృద్ధికై ఖర్చుచేస్తుంది. గ్రామాల పాఠశాలలో కనీస సదుపాయాలు కల్పించటం, మంచినీరు, ఆటస్థలం, బాలికలకు టాయిలెట్స్.. ఇలా కనీస సదుపాయాల పట్ల తల్లిదండ్రులు, విద్యా కమిటీ కూడా భాద్యత తీసుకొని ప్రధానోపాధ్యాయులతో చర్చించండి. ప్రభుత్వం వద్ద కొన్ని సదుపాయాల్లో తీవ్ర జాప్యం జరుగుతుంటే, ఆర్థిక వనరులకు పూర్వ విద్యార్థులు, దాతలతో సమన్వయము చేసుకొని ముందుకెళ్లటం కూడా ఒక అవకాశం. అన్నింటిని మించి ప్రధానంగా నాణ్యమైన విద్య, విజ్ఞానం, స్ఫూర్తి పిల్లలకందటం ముఖ్యం, అవసరం. ఈ వయసునుండే జీవితం పట్ల ఆలోచన, దురలవాట్లు పట్ల అవగాహన, నష్టం విద్యార్థులకు వివరించాలి. రేపటి తరం కోసం ఈనాటి విద్యార్థుల సత్ప్రవర్తన, ఆలోచనలను సంస్కరించటం మనందరి భాద్యత.

# దళిత విద్యార్థులపై జరుగుచున్న దాడులను ఖండిస్తున్నాం

*పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్*



**క్రైం కౌంటర్ కారంపూడి** మండలంలోనీ ఆదినారాయణ కాలనీలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్ సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం యూ -కొత్తపల్లి మండలం యండపల్లి హైస్కూల్ లో చదువుచున్న దళిత విద్యార్థులపై జరుగుచున్న జాతివివక్ష, అవమానాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78సవంత్సరాలు నిండిన ఇంకా విద్యాలయంలో విద్యా బుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయులు ఇలా వ్యవహరించడం సిగ్గు చెటని తెలిపారు. ఇంత చిన్న వయస్సులోనే విద్యార్థులు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుచున్నారంటే వారు ఎంత మానసిక క్షోభ అనుభవించారో అర్థం అవుతుందని తెలిపారు. ఎన్నికల ముందు డిప్యూటీ సి. యమ్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దేశం మొత్తం పిఠాపురం నియోజకవర్గం వైపు చూసేలా పని చేస్తానని అన్నారు. కానీ ఈ సంఘటనతో ప్రపంచం మొత్తం పిఠాపురం వైపు చూస్తుందని ఇకనైనా ప్రభుత్వం కులవివక్ష చూపించిన ఉపాధ్యాయులను ఉద్యోగాలనుండి తొలగించి వారిపై %ం.ఎ, ం.ా%అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని అన్నారు. త్వరలో బాలల హక్కుల కమీషన్ ను కలిసి వారిపై పిర్యాదు చెయ్యనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యస్. టి సెల్ కార్యదర్శి రామావత్. జాన్ పాల్ నాయక్, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కోమేరా అంకారావు, మండల యస్. సి సెల్ ప్రధాన కార్యదర్శి గుద్దేటి నాగేశ్వరావు, మండల మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ చిన్న సైదా (చిన్ని ) తదితరులు పాల్గొన్నారు

# ఈరోజు గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వినుకొండ పట్టణం నందు ఆకస్మిక తనిఖీ





ఈరోజు గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వినుకొండ పట్టణం నందు ఆకస్మిక తనిఖీ చేస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యులు పివిపి వెంకటప్ప గారు ప్రిన్సిపల్ గారితో ఉపాధ్యాయులతో మరియు విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు మెనూ తూచా తప్పకుండా పాటించి మెనూ ప్రకారం భోజనం కల్పించాలని హాస్టల్ మరియు పాఠశాల పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా పెట్టుకోవాలని స్టడీ అవర్స్ సక్రమంగా నిర్వహించి పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని తెలియజేయడం జరిగింది ఉత్తీర్ణతశాతం తగ్గిన మెనూ పాటించకపోయినా తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలియజేయడం జరిగింది.....

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికిన ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్(నాయుడుపేట) కె రాఘవ డిసెంబర్ 04** చిత్తూరు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన డి డి ఓ కార్యాలయ భవనాన్ని ప్రారంభించేందుకు గురువారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను నాయుడుపేట ఎ ఏం సి చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఉయ్యాల ప్రవీణ్ స్వాగతం పలికారు.అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉయ్యాల ప్రవీణ్ ను ఆప్యాయంగా పలకరించి ముచ్చటించారు.

# లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుపడ్డ కారంపూడి విద్యుత్ శాఖ ఏఈ కె. పెద్దమస్తాన్

## రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసిబి అడిషనల్ ఎస్పీ మహీందర్ మరియు బృందం



**క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి దివాకర్** కారంపూడికి చెందిన వలి ఇంజనీరింగ్ వర్క్స్ షాపుకు సంబంధించి కేటగిరీ 3 మీటర్ కోసం మూడు నెలల నుండి తిప్పుతూ కరెంటు మీటర్ ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు అంతేకాకుండా మీటర్ ఇవ్వడానికి డబ్బులు కూడా డిమాండ్ చేయడంతో బాధితుడు మస్తాన్ వలి ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. గురువారం ఏసిబి అడిషనల్ ఎస్పీ మహీందర్ నేతృత్వంలో బృందం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కారంపూడి విద్యుత్ శాఖ కార్యాలయం పై దాడి చేసి 25 వేలు లంచం తీసుకుంటున్న కారంపూడి మండల విద్యుత్ శాఖ ఏఈ కె. పెద్ద మస్తాన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని అడిషనల్ ఎస్పీ మహీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుపడ్డ ఏఈ గతంలో రాజుపాలెం, మాచవరం మండలలలో పనిచేసారాని ఎవరైనా లంచం అడిగితే బాధితులు 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించవచ్చని ఏఎస్పీ తెలిపారు. ఈ దాడిలో ఏసిబి సిఐ లు నాగరాజు, మన్మధరావు, ఎస్ఐ లు సతీష్ బాబు, సుబ్బారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com